ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 03.02.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం 5,337 కోట్ల రూపాయలను రైల్వే బడ్జెట్ లో కేటాయించిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

2. ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ షమీమ్ అక్తర్ తన నివేదికను ఈరోజు సచివాలయంలో ఉప సంఘానికి సమర్పించారు.

3. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాత ధోరణి చూపిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు.

4. రాష్ట్రంలో 4% ముస్లిం రిజర్వేషన్లను కాపాడటానికి ప్రభుత్వం చేసిన కుల సర్వే బలమైన సాక్ష్యాలను అందించిందని కాంగ్రెస్ నాయకుడు , మైనారిటి వ్యవహారాల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు.

**అశ్విని వైష్ణవ్**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం 5,337 కోట్ల రూపాయల ను రైల్వే బడ్జెట్ లో కేటాయించిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అశ్విని వైష్ణవ్ వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సికింద్రాబాద్లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

**బైట్ అశ్విని వైష్ణవ్**

తెలంగాణాలో వంద శాతం రైల్వే లైన్లకు విద్యు ద్దీకరణ పూర్తి అయిందని, అలాగే 1,326 కిలో మీటర్ల మేర కవచ్ ఏర్పాటు చేశామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో రాష్ట్రంలో మొత్తంగా కవచ్ వ్యవస్థను పూర్తి చేస్తామని తెలిపారు. ఇక ఆంధ్రప్రదేశ్ కు 9,417 కోట్ల రూపాయలను కేటాయించామని వైష్ణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సిపిఆర్ఓ శ్రీధర్, పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

PTC/HYD

**COMMITTEE:**

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ షమీమ్ అక్తర్ తన నివేదికను ఈరోజు సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఉపసంఘానికి సమర్పించారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఉపసంఘం సమావేశమై రాష్ట్ర మంత్రివర్గం తీసుకోవలసిన నిర్ణయాలపై సిఫార్సులను రూపొందిస్తుంది. రాష్ట్ర మంత్రివర్గం రేపు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. ఈ సమావేశంలో న్యాయ కమిషన్, ఉపసంఘం ఈ రెండింటి సిఫార్సులను చర్చిస్తారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియకు సంబంధించిన విధాన నిర్ణయాలను రూపొందించడంలో ఈ చర్చ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. కాగా, బిసి రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కుల వర్గీకరణతో సహా కీలక అంశాలపై చర్చించడానికి శాసనసభ, శాసనమండలి రేపు ప్రత్యేకం గా సమావేశం అవుతాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచారి ఒక నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి.

**PN**

**తుమ్మల**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయించకుండా పక్షపాత ధోరణి చూపించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. ఈరోజు ఖమ్మంలో బడ్జెట్ పై

నిర్వహించిన ఆందోళన కార్యక్రమం లో మంత్రి పాల్గొ ని మాట్లాడుతూ... వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన తెలంగాణలో సాగునీటి వనరులకు ఎ లాంటి కేటాయింపులు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ఎన్ని సార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపించిందని మంత్రి ఆరోపించారు.

పిటిసి, ఖమ్మం

**వరంగల్ జిల్లా**

కేంద్రం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగాయి. వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలిలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నేతృత్వంలో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం చిన్నచూపు చూసి బడ్జెట్ కేటాయింపు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఈ సందర్భంగా విమర్శించారు.

పీటీసి, వరంగల్

**BENCH:**

తమ నుంచి పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు దాఖలు చేసిన పిటిషన్ లను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణకు స్వీకరించింది. అంతకుముందు దాఖలు చేసిన పిటిషన్ తో కలిపి ఈ పిటిషన్ పై విచారణను ఫిబ్రవరి 10వ తేదీకి వాయిదా వేసింది. తెల్లం వెంకట్‌రావు , దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై జనవరి 31న దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు విచారించింది. ఈ పిటిషన్ల పై నిర్ణయానికి గడువు నిర్ధారించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను గతంలో కోర్టు ఆదేశించింది. అనర్హత పిటిషన్లపై తీర్పు ఇవ్వడానికి సహేతుకమైన గడువు , స్పీకర్ నిర్ణయాన్ని వారంలోగా కోర్టుకు

తెలియజేయాలని అసెంబ్లీ కార్యదర్శిని ధర్మాసనం కోరింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి , బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాష్ గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్‌లపై బీఆర్ఎస్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసింది.

PN

**పొన్నం ప్రభాకర్**

ప్రభుత్వం పక్షాన ప్రతి ఒక్కరికీ విద్య అందడానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, పిల్లలకు మంచి విద్యను అందించాల ని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు . ఈరోజు వసంత పంచమి సందర్భంగా వర్గల్ మండల కేంద్రంలోని విద్యా సరస్వతి అమ్మవారిని పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో బాసర, వర్గల్ లో ఉన్న రెండు సరస్వతి అమ్మవారి ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు..

పిటిసి, సిద్దిపేట

**SHABBIR:**

రాష్ట్రంలో 4% ముస్లిం రిజర్వేషన్లను కాపాడటానికి ప్రభుత్వం చేసిన కుల సర్వే బలమైన సాక్ష్యాలను అందించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటి వ్యవహారాల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈరోజు గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ , సామాజిక న్యాయం, సమాన వనరుల పంపిణీకి ఈ సర్వే ఒక చారిత్రాత్మక ముందడుగని అన్నారు. వాస్తవ సామాజిక-ఆర్థిక పరిస్థితుల ఆధారంగా సంక్షేమ పథకాల రూపకల్పనకు , పారదర్శకత, సమ్మిళితను ధృఢపరుచుకోవడానికి ఈ సమాచారం సహాయపడుతుందని షబ్బీర్ అలీ అన్నారు.

PN

## PM-INTERNSHIP SCHEME

అక్టోబర్ 3, 2024న ప్రారంభించినప్పటి నుండి PM ఇంటర్న్ షిప్ పథకం కోసం దేశవ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం ఈరోజు తెలిపింది. లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా మాట్లాడుతూ... పైలట్ పథకం కింద భాగస్వామ్య కంపెనీలు ఇప్పటివరకు లక్ష ఇరవై ఏడు వేలకు పైగా ఇంటర్న్ షిప్‌లను అందించాయని, ఈ పథకానికి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు. మొదటి దశలో, భాగస్వామ్య కంపెనీలు ఎనభై వేలకు పైగా ఇంటర్న్‌షిప్ ఆఫర్‌లను అందించాయని, వాటిలో 28 వేలకు పైగా అభ్యర్థులు ఈ ఆఫర్‌ను అంగీకరించారని హర్ష్ అన్నారు. ఈ పథకం రెండవ దశ ఈ సంవత్సరం జనవరి 9న ప్రారంభమైందని, కంపెనీలు తాజా, పెండింగ్‌లో ఉన్న ఇంటర్న్ షిప్ అవకాశాలను పోస్ట్ చేసే ప్రక్రియలో ఉన్నాయని మంత్రి తెలిపారు.

**NSD**

**మినీ సరస్ ఫెయిర్ - 2025**

గ్రామీణ స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు మిని సరస్ ఫెయిర్ 2025 పేరుతో హస్తకళల , ఆహార ఉత్పత్తుల ప్రదర్శన , అమ్మకం చేపట్టామని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 4వ తేది నుంచి 8వ తేదీ వరకు నల్లగొండలోని టీటీడీ కల్యాణ మండపంలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన , అమ్మకం ఉంటుందని అన్నారు. ఈ ప్రదర్శనలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలోని స్వయం సహాయక గ్రూపులు పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తారని, ప్రజలు ఆయా ఉత్పత్తుల ను ఆదరించి వారికి ప్రోత్సాహం కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

పిటిసి, నల్గొండ

**RIWARD:**

మలేషియాలో జరిగిన U19 ICC మహిళల T20 ప్రపంచ కప్‌ను సాధించిన భారత జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ( BCCI) 5 కోట్ల రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. ఈ కప్ ను సాధించడం భారత మహిళా జట్టుకు ఇది రెండవసారి. 2023లో దక్షిణాఫ్రికాలో భారత జట్టు మొదటి సారి మహిళల T20 ప్రపంచ కప్ ను షఫాలీ వర్మ నాయకత్వంలో సాధించిం ది. ఇప్పుడు నికి ప్రసాద్ నాయకత్వంలో రెండవసారి కప్ ను సాధించారు.

**NSD**

**ఆశిష్ సాంగ్వాన్ - కామారెడ్డి**

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ నెల 27న పోలింగ్, మార్చి 3వ తేదీన ఫలితాలు వెలువడతాయని చెప్పారు. ఈ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని , ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోకి వచ్చిందని ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

**పిటిసి, కామారెడ్డి**



**COMMITTEE**:

The one-member judicial commission is set to submit its report to the sub-committee in the chamber of the Minister of Irrigation at the Secretariat today. After the report submission, the sub-committee, under the leadership of Chairman Uttam Kumar Reddy will convene to deliberate on the findings and formulate recommendations for the State Cabinet. The State cabinet is scheduled to meet tomorrow at 10 am where the recommendations of both the judicial commission and the sub-committee will be presented. This move is expected to play a crucial role in shaping policy decisions related to the classification process in the State, an official statement said. Meanwhile, the Legislative Assembly and Legislative